మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 27-07-2025 | సంపుటి : 14 | సంచిక :51 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 27-07-2025 | Volume :14 | Issue:51 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ఆ ఆరోపణలు నిరూపించు..

## కేటీఆర్‌కి ఎంపీ రమేష్ మాస్ సవాల్



అనకాపల్లి జిల్లా: తెలంగాణ మాజీమంత్రి కేటీఆర్ తనపై చేసిన తప్పుడు ఆరోపణలపై మీడియా ముందు బహిరంగ చర్చకి రావాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సవాల్ విసిరారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.1650 కోట్లతో నామినేషన్ వర్క్ ఇచ్చారని అవగాహన లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఇవాళ(శనివారం) అనకాపల్లి జిల్లాలో ఎంపీ సీఎం రమేష్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్లు అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో రిత్వి ప్రాజెక్ట్ రూ.2000 కోట్లతో పనులు చేపట్టారని... వాటిని నామినేషన్ కింద ఇచ్చారా అని ప్రశ్నించారు ఎంపీ సీఎం రమేష్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బురద జల్లాలని తనపై కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డికి ఇంట్లో కుంపటి ఉన్నట్లుగానే.. తెలంగాణలో కేటీఆర్‌కి ఉందని ఆరోపించారు. దీని నుంచి ప్రజలను మభ్యపెట్టడానికి కేటీఆర్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉన్నప్పుడు ఢిల్లీలో తన ఇంటికి వచ్చి కేటీఆర్ కలిసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. తమపై వచ్చిన కేసులను తొలగిస్తే బీజేపీతో బీఆర్ఎస్‌ను విలీనం చేయడానికి సిద్ధమేనని చెప్పిన మాటలపై కేటీఆర్ సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు ఎంపీ సీఎం రమేష్.రాబోయే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కలసి పోటీ చేస్తాయనే భయాందోళనలతో మాజీ మంత్రి కేటీఆర్ ఉన్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేస్తే కేటీఆర్‌కి ఏంటి బాధ అని ప్రశ్నించారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డికి మద్దతుగా ఉన్నారని రెడ్లను, ఏపీలో చంద్రబాబుకు మద్దతుగా ఉన్నారని కమ్మ కులస్తులను కేటీఆర్ విమర్శించిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఛాలెంజ్ చేశారు. కేటీఆర్ తెలంగాణ, ఏపీతోపాటు, దేశ ప్రజలందరికీ జవాబు చెప్పాలని ఎంపీ సీఎం రమేష్ డిమాండ్ చేశారు.




# వాలంటీర్ వ్యవస్థ చాలా డేంజర్

హైదరాబాద్, జులై, 26: నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని కొనియాడిన రేవంత్ రెడ్డి.. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్ రెడ్డి గారు పని చేసి, దేశానికే తలమానికమైన పనులు చేశారని చెప్పారు.స్వర్గీయ జైపాల్ రెడ్డి గొప్పతనం గురించి చెబుతూ సీఎం రేవంత్ ఇంకా ఏమన్నారంటే.. '1969 లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, 5 సార్లు లోక్ సభ సభ్యుడిగా, 2 సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డి గారితో వ్యక్తిగత వైరం లేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి గారు. చివరి

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ

హైదరాబాద్: చారిత్రాత్మకమైన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఆలోచనలు ఏమైనా, భావజలాలు ఏమైనా స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, అన్ని హక్కుల్లో భావ ప్రకటన స్వేచ్ఛ చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వార్షికోత్సవాన్ని ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఇవాళ(శనివారం జులై 26) ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. యుద్ధం చేసి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల కాలంలో అనేక రకాలుగా అనుభవించాల్సిన స్వేచ్ఛ జీవితాన్ని కోల్పోయామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క. అలాగే పీపుల్స్ మార్చ్ సందర్భంగా ప్రజల సమస్యలను విన్నామని, కళ్లారా చూశామని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితులు మారాలని ప్రజా ప్రభుత్వంగా కలిసి ముందుకు వెళ్లాలని అనుకున్నామని, అది ఇప్పుడు తమ ప్రభుత్వంలో సాధించామని నొక్కిచెప్పారు. ఉన్నత విద్యను స్కిల్ బేస్డ్ నాలెడ్జ్ సెంటర్‌గా ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, అడ్వాన్స్ ట్రైనింగ్ సంస్థల ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి యువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల నియామకం చేయబోతున్నామని చెప్పారు. ప్రతి బిడ్డకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ భాషగా ఉన్న ఇంగ్లీష్ భాషలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క. దేశంలో మొదటిసారిగా, సమగ్రంగా కులగణన చేపట్టామని, దేశానికి ఆదర్శంగా నిలిచామని మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు.



ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. పేదల

2లో

## పొన్నం లేదా మహేశ్‌గౌడ్‌ను సీఎం చేయాలి!



హైదరాబాద్, జూలై 26 బీజేపీ సీనియర్ నేత, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేయడం సంతోషకరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. అదేసమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ముఖ్యమంత్రిని చేసి.. బీసీల పట్ల తనకున్న ప్రేమను రేవంత్ చాటుకోవాలని సూచించారు. రేవంత్‌రెడ్డికి 'ఆస్కార్' కాదు.. 'భాస్కర్' అవార్డు ఇవ్వాలని వ్యంగ్యంగా అన్నారు. ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ ప్రచారం చేస్తున్నందుకు ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. దీనిపై తాము సోనియాకు లేఖ రాస్తామని తెలిపారు. రేవంత్ తన విమర్శల ద్వారా మోదీనే కాదని, బీసీలందరినీ అవమానించారని ధ్వజమెత్తారు. బీజేపీని బీసీలకు దూరం చేసేందుకు కుట్ర జరుగుతోందని రాంచందర్‌రావు అన్నారు. తాను కూడా బీసీ (బ్రాహ్మణ కమ్యూనిటీ)నే అని చమత్కరించారు. బ్రాహ్మణుడినని చెప్పుకొన్న రాహుల్‌కు గాయత్రీ మంత్రం వచ్చా? సంధ్యావందనం చేస్తారా? అని రేవంత్‌ను ప్రశ్నించారు. కులగణన చేసిన కాంగ్రెస్ సర్కారు.. అన్ని కులాల వివరాలను ఎందుకు వెల్లడించడం లేదని నిలదీశారు. శుక్రవారమిక్కడి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మధ్య తలెత్తిన వివాదం సమసిపోతుందని చెప్పారు. అన్ని పార్టీల్లోనూ ఇలాంటివి సహజమన్న ఆయన.. తమ పార్టీలో ఇలాంటివి బహిరంగంగా జరిగి ఉండాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని రాంచందర్‌రావు సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు. హైడ్రా ఒక విఫల సంస్థ అని విమర్శించారు. పరువు నష్టం కేసుకు సంబంధించి తాను ఇచ్చిన నోటీసుకు డిప్యూటీ సీఎం భట్టి సమాధానం ఇవ్వలేదని, తదుపరి చర్యగా హైకోర్టును ఆశ్రయిస్తానని చెప్పారు.మేం బీసీలకు 42 శాతం పదవులిస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకున్నా తాము మాత్రం పార్టీలో బీసీలకు 42 శాతం పదవులు ఇస్తామని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. బీసీలకు 42

2లో

## రాహుల్ రెండో అంబేడ్కర్..

## బీజేపీ స్ట్రాంగ్ కౌంటర్




న్యూఢిల్లీ: ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పూర్తిగా అర్థం చేసుకోవడంలో విఫలమయ్యానని, దానిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ తల్కటోరా

2లో

## పోలీసులు రేవంత్‌రెడ్డికి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారు.. కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: తెలంగాణ పోలీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం జులై26) హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని ఆరోపించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా? అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అంటూ ఘాటుగా విమర్శలు గుప్పించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు కేటీఆర్. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి

2లో

# వాలంటీర్ వ్యవస్థ చాలా డేంజర్

శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై జైపాల్ రెడ్డి ఎక్కువ ఆలోచించేవారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కల్వకుర్తి ప్రాంతంలో విద్యుత్ అవసరమని గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారు. రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ఆయన ప్రయత్నించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేది కాదు. చర్చ లేకుండానే పార్లమెంట్ లో తెలంగాణ బిల్ ఆమోదించేలా జైపాల్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. జైపాల్ రెడ్డి గారి చొరవతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని సోనియా గాంధీ ఒక సందర్భంలో నాతో చెప్పారు. కాంగ్రెస్ ను వీడినా, తిరిగి కాంగ్రెస్ లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప.. పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదు. ' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ: మల్లు భట్టి విక్రమార్క

బతుకులు మారాలంటే విద్యను నిర్లక్ష్యం చేయొద్దని, బాగా చదివి తెలంగాణ, దేశ అభివృద్ధిలో భాగం అవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు అంశాలపై దృష్టిని కేంద్రీకరించిందని... ఒకటి విద్య, రెండు వైద్యం. రాష్ట్రంలో 104 యంగ్ ఇండియా స్పోర్ట్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. వీటి వల్ల తెలంగాణ ముఖ చిత్రం మారుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే దేశానికి ఒక ఉన్నత ప్రధానమంత్రి అందించిన ఘనత ఈ విశ్వవిద్యాలయనిదని ఉద్ఘాటించారు. పబ్లిక్ యూనివర్సిటీల్లోని అన్ని బకాయిలను చెల్లిస్తున్నామని ప్రకటించారు. ఆడిటోరియం నిర్మాణం కోసం అవసరమైన చర్యలపై తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ చేసిన అంత్యాక్షరి కార్యక్రమం విద్యార్థులను ఉర్రూతలూగించాయి.

# పొన్నం లేదా మహేశ్‌గౌడ్‌ను సీఎం చేయాలి!

శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమన్నారు. కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే ప్రభుత్వానికి మద్దతిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని రాంచందర్‌రావు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పర్యటించాలని, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనకు నిర్దేశించారని తెలిపారు. శని, ఆదివారాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో, ఆ తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తానని చెప్పారు. బీజేపీ రాష్ట్ర కమిటీని వారంలోగా ప్రకటిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. తనతో కలిపి 20 మంది సభ్యులు ఉంటారన్నారు. ఈ కమిటీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. కాగా, రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికలోనైనా బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని రాంచందర్‌రావు ప్రకటించారు. ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికను సవాలుగా తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పోలీసులు రేవంత్‌రెడ్డికి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారు.. కేటీఆర్ ఫైర్

పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు మాజీ మంత్రి కేటీఆర్.తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరు ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

# రాహుల్ రెండో అంబేడ్కర్.. బీజేపీ స్ట్రాంగ్ కౌంటర్

స్టేడియంలో చేసిన వ్యాఖ్యలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాహుల్‌కు కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ మద్దతుగా నిలిచారు. ఓబీసీలకు 'రాహుల్ రెండో అంబేద్కర్' అని ఆయన అభివర్ణించారు. ఈ నేపథ్యంలో ఉదిత్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. రాహుల్‌ను రెండో అంబేద్కర్‌గా అభివర్ణించడం దళితులను, సంఘ సంస్కర్త- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడమేనని పేర్కొంది.దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని రాహుల్ పేర్కొనడంపై ఉదిత్ రాజ్ మాట్లాడుతూ.. చరిత్ర మళ్లీమళ్లీ పురోగతికి అవకాశాలు ఇవ్వదని ఓబీసీలు ఆలోచించాలని సూచించారు. రాహుల్ గాంధీ చెప్పిన విషయాలను వారు అనుసరించాలని, మద్దతు ఇవ్వాలని అన్నారు. ఓబీసీలు ఆ విధంగా చేస్తే వారికి రాహుల్ గాంధీ రెండో అంబేద్కర్ అని నిరూపిస్తారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.కాంగ్రెస్ ఓబీసీ ఔట్రీచ్ కార్యక్రమం 'భగీదరి న్యాయ సమ్మేళన్'లో రాహుల్ శుక్రవారం నాడు మాట్లాడుతూ, 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉంటున్నానని, అయితే ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను తాను పూర్తిగా అర్థం చేసుకోవడంలో చారిత్రాత్మకంగా విఫలమయ్యానని అంగీకరించారు. వ్యవసాయ ఉత్పత్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం లభించడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల సర్వేతో రోల్ మోడల్‌గా నిలిచిందని ప్రశంసించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రతిచోటా ఇలాంటి సర్వేలను అమలు చేస్తుందన్నారు.రాహుల్‌ను రెండో అంబేద్కర్‌గా ఉదిత్ రాజ్ అభివర్ణించడంపై బీజేపీ ప్రతినిధి షెహజాబ్ పూనావాలా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ రెండో అంబేద్కర్ గురించి మాట్లాడుతోందని, కానీ ఒరిజనల్ అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలేదని విమర్శించారు. 'అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ ఆయనను తమ పార్టీ ఐడెంటిటీగా చిత్రించాలని అనుకోవడం అంబేద్కర్‌ను, దళితులను అవమానించడమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వకుండా చేసిందెవరు? జమ్మూకశ్మీర్‌లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు కాకుండా చేసిందెవరు? ముస్లింల రిజర్వేషన్ గురించి మాట్లాడిందెవ్వరు? రిజర్వేషన్లు బ్యాడ్ అన్నది నెహ్రూ కాదా?' అని పూనావాలా ప్రశ్నించారు.

ఇప్పుడు వాళ్లు రెండో అంబేద్కర్ కావాలనుకుంటున్నారని, నెహ్రూ, ఇందిరాగాంధీ లాగా కావాలని అనుకోవడం లేదన్నారు. దాని అర్థం నెహ్రూ, ఇందిరా గాంధీ సరైన మార్గంలో నడవలేదని అంగీకరించినట్టే అవుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎప్పుడూ కుటుంబపాలనకే తహతహలాడుతుంటుందని ఎద్దేవా చేశారు.

# గంగమ్మ తల్లి బోనాలకు హాజరైన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ జూలై 26 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ న్యూ విజయపురి కాలనీలో శ్రీ గంగమ్మ తల్లి బోనాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. శనివారం సాయంత్రం గంగమ్మ బోనాలు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ఆలయంలో రజిత పరమేశ్వర్ రెడ్డి గంగపుత్ర సంఘం నాయకులు, కాలనీ అధ్యక్షులు లెల్లెల వెంకటేష్ , జనరల్ సెక్రటరీ పబ్బు నరసింహ , నాగిరెడ్డి , తెల్కల మోహన్ రెడ్డి , ఆంజనేయులు , అంబటి యాదయ్య, కాయ హనుమంతు, గౌంగడి వెంకటేష్, గోపాలకృష్ణ , కిరణ్, యా దగిరి, పూస సతీష్, ఇతర కాలనీ వాసులు తుమ్మల దేవిరెడ్డి, లెక్కల అంజిరెడ్డి, వెంకటేష్ సెట్, భీంసేన్, మోహన్ నాయక్, బొడిగె మల్లేష్ కాలనీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

# ఘట్కేసర్ పీఎస్ మందు గో రక్షక్ దళ్ బీజేవైఎం హిందూ సంఘాల నాయకుల నిరసన

**ఘట్కేసర్ జూలై 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో గోరక్షక్ దళ్, బీజేవైఎం నాయకులు, హిందుత్వ సంఘాల నాయకులు నిరసన ధర్నా నిర్వహించడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వారు మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం నుండి భారీ కంటైనర్లలో గోమాతలను హైదరాబాద్ పాతబస్తీ బహదూర్ పుర స్లాటర్ హౌస్ కు తరలిస్తుంటే పోలీసులు పట్టుకోవడం లేదంటూ సాధువులు, హిందుత్వ సంఘాలు అన్నారు. కంటైనర్ ఆపేందుకు ప్రయత్నించిన గోరక్షక్ దళ్, బజరంగ్ దళ్, బీజేవైఎం కార్యకర్తల వాహనాలను, పోలీసు వాహనాలను ఢీకొట్టి వెళ్లిపోయిన పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని, అలా చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ ఎస్ హెచ్ ఓ పరశురామ్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు మాట్లాడుతూ ఫిర్యాదు మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.



# టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ మరణంతో ఆ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జరిగే ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ నుంచి భారీ మెజారిటీ బి.ఆర్.ఎస్ పార్టీ తరపున ఇచ్చే విధంగా కృషి చేయాలని, అలాగే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సారధ్యంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి చేసిందేమీ లేదని, ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, దీన్ని ప్రజలకు వివరించే బాధ్యత నాయకులు, కార్యకర్తలు తీసుకుని ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.

# ఎడతేరపు లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు . కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి




**కాజీపేట జూలై 26 నమస్తే హైదరాబాద్** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కాజీపేట సిఐ సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి వాగులు,వంకల, చెరువుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు. కాజీపేట పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు, వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి హన్మకొండ పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో వుంటారు తెలిపారు ఎట్టి పరిస్థితుల్లో ఆపద లో డయల్ 100 .ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కాజీపేట పి ఎస్ ఎస్ హెచ్ ఓ సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి -విజయ కుమార్ రెడ్డి




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) వివిధ పరిస్థితుల వల్ల చదువు మధ్యలో మానేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ సొసైటీ ఓ వరం లాంటిదని వయోజన విద్య లైసెన్ ఆఫీసర్ ఏ విజయకుమార్ రెడ్డి అన్నారు.వయోజన విద్యపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండలంలోని జడ్పీహెచ్ఎస్ కామారెడ్డి గూడెం పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు.మహిళా సమాఖ్యల ద్వారా నిరక్షరాస్యులు అయిన గ్రామీణ ప్రాంతాల వారిని అక్షరాస్యులను చేసే కార్యక్రమం ప్రారంభమవుతున్నదని,అక్షరాసుల ఎంపిక,వారికి పాఠాలు చెప్పే వాలంటీర్లో ఎంపిక పూర్తవుతున్న దశలో ఉన్నదని తెలిపారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టాస్,ఉల్లాస్ జనగామ జిల్లా ఇన్చార్జి ఎం. శంకర్రావు మాట్లాడుతూ. పనులు చేసుకుంటూనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం టాస్ ద్వారా లభిస్తున్నదని దీనిని గ్రామీణ ప్రాంతాల వారు వినియోగించుకోవాలని, వినియోగించుకునేలా ఉపాధ్యాయులు అవగాహన కలిగించాలని,తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్లు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రారంభమైనవని,పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులకు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ దేవరుప్పుల అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నవని ఎంఈఓ జి కళావతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. రాజేంద్ర కుమార్, పి వెంకన్న, ఎం. శ్రీనివాసా చారి,మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోజుకు రెండు గంటలు తప్ప ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే..

## పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

## నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు

## టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్ ):**కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసికి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండడని పేరుపొందిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్ లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఒరేయ్ అన్న నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్ పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. అధికారులను బెదిరించడం, ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు. టిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను, ప్రభుత్వ స్థలాలను, చెరువులు, కుంటలు ఆక్రమించి నాయకులు కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో టిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంల కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ 10 కోట్లు కేటాయించడంతోపాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఏం జరగలేదని, హౌసింగ్ బోర్డ్ లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని, ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90 శాతం పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడనీ రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, కూకట్పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ఎస్సీ వర్గీకరణకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సమావేశంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఆరోగ్యకేంద్రం ఆవరణలో భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్ ను మంజూరు చేయించిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల. శ్రీరామ్ ఆధ్వర్యంలో. దేవరుప్పుల మండలకేంద్రంలోని ఆరోగ కేంద్రం ఆవరణలో భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వైద్యాధికారి రవితేజ.ఈ కార్యక్రమంలో, విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,ఏఈ మహేష్,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ నాయకులు బోనగిరి యాకస్వామి,రెడ్డిరాజుల రమేష్,మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్,దౌపాటి నర్సయ్య,తోటకూరి వెంకన్న,ప్రభాకర్,రేగటి సోమన్న నీలారపు మహేష్ నాయకులు, యూత్ నాయకులు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లగండ్ల ఎస్ సి స్మశాన వాటికను అభివృద్ధి చేయండి.....



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** నల్లగండ్లలోని స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలనీ శనివారం నల్లగండ్ల ఎస్ సి బస్తీ వాసులు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఎస్ సి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ,ప్రహరి గోడ ను నిర్మాణం చేపట్టి , మంచి నీటి వసతి కోసం బోర్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ విధి దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ స్మశాన వాటిక ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, స్మశాన వాటికలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక ను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, నల్లగండ్ల వాసులు రాజేంద్ర, ప్రభాకర్, డానియల్, చందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ లో దశల వారీగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్ ఉప్పలపాటి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఉప్పలపాటిని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో దశల వారీగా మియాపూర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిషోర్,రామరాజు,హరికృష్ణ,రామిరెడ్డి,నాగరాజు, రమణ రెడ్డి, కృష్ణ కుమార్, ఈశ్వరయ్య, జనీభాష,సచిన్ కుమార్,రఘు రామరాజు,వెంకట్,వేణు,ఎన్ నాగరాజు, అమర్,శ్రీనివాస్, వరలక్ష్మీ,కృష్ణ మూర్తి,ఫ్రాన్సిస్ రెడ్డి,గోపాల్ రెడ్డి,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్న మిషన్ మోడ్స్ స్వచ్ఛంద సంస్థ



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని హరిజన కాల నీ దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలను హైదరాబాద్ మల్కాజ్గిరి లోని మిషన్ మోడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వాళ్ళు దత్తత తీసుకొని పాఠశాలకు అవసరమైన పెయింటింగ్స్, కంప్యూటర్ సిస్టం, మైక్ సెట్,షూస్ ,టై, బెల్ట్, ఐడి కార్డ్స్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నీలం నర్మద అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంనకు ముఖ్యఅతిథిగా దేవరుప్పుల మండల ఎంఈఓ శ్రీమతి గంటిపల్లి కళావతి మేడం. కామారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ జినుకల రాజేందర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హరిజన కాలనీ దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలకు అవసరమైన సంపూర్ణ సహకారం అందించిన మిషన్ మోడ్స్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మిషన్ మోడ్స్ సంస్థ ప్రతినిదులు గౌతమ్ మాట్లాడుతూ.మా శిష్యురాలు ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేయడం వలన తను అడగగానే మా సంస్థ ప్రతినిధులను సంప్రదించి పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. మా సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు సహాయం చేసినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నీలం నర్మద మాట్లాడుతూ. మా పాఠశాలకు దాదాపు 75 వేల విలువైన వస్తువులు ఇప్పించినందుకు మిషన్ మోడ్స్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.అడగగానే సహాయం అందించినందుకు మా గురువుగారైన గౌతమ్ సార్ విక్రమ్, చైతన్య, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జోగు సునీత తో పాటు ఏఏపిసి చైర్మన్ కారుపోతుల భద్రమ్మ లతో పాటు మిషన్ మోడ్స్ సంస్థ ప్రతినిధులు గౌతమ్ విక్రమ్ చైతన్య సాయి కృష్ణ, వినోద్, ప్రణీత్, సాయి గౌడ్ ,అరుణ్, విజయ్, సాయికిరణ్, నాని ,మధు ,శివ, లెరాయి, కుశాల్, ప్రవీణ్, సాయినాథ్ ,పవన్, భరత్ ,శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటమ్మ ,కేతమ్మ లతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా మౌంట్ ఫోర్ట్ లిట్ పేస్ట్ బాయ్ వేడుకలు

## - ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ ఆధ్వర్యంలో



**ఉప్పల్, జూలై 26 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలోమౌంట్ ఫోర్డ్ లిట్ ఫెస్ట్ బాయ్ వేడుకలు శనివారం ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ జోసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆశిష్ చౌహాన్ ( ఎంబిబిఎస్ ,ఎండి కన్సల్టెంట్ డయాబెటాలజిస్ట్, కాంటినెంటల్ హాస్పిటల్స్) విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ ఆశిష్ చౌహాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం చాలా ముఖ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో ఏకాగ్రతగా ఉండగలమని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరికి జిజ్ఞాస ,క్రమశిక్షణ ,అంకిత భావం చాలా ముఖ్యమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లిటరరీ విభాగానికి చెందిన డిబేట్, డ్రమెటిక్ మోనోలాగ్ ,పోస్టర్ మేకింగ్ , లిసన్ అండ్ పెన్ , మెమొరీ టెస్ట్, డిక్లమేషన్, ఎస్సే రైటింగ్ తదితర అంశాలలో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో 14 పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అనంత సుధాకర్ బబిల్లి (రీజెంట్ ఆఫ్ టెక్సాస్ అండ్ యూఎస్ హయ్యర్ ఎడ్యుకేషన్) గెస్ట్ ఆఫ్ ఆనర్ గా జోస్ క్రిస్టఫర్ ( యుఎస్ కన్సల్టెన్సీ) విచ్చేశారు.విద్యార్థులలో దాగియున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి విద్య,ఆటలు, తదితర నైపుణ్యాలు తోడ్పడతాయని ఆకాంక్షించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ పోటీలలో ఆల్ సెయింట్స్ హై స్కూల్ ఓవరాల్ ఛాంపియన్షిప్ మొదటి స్థానం సాధించగా, రెండవ స్థానం లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఉప్పల్, మరియు మూడవ స్థానంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ అబిడ్స్ కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ ,ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుక్స్ స్టేషనరీ పంపించేసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

## - స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో



**ఉప్పల్, జూలై 26 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం విలేజ్ 6 వ డివిజన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 300 మంది విద్యార్థులకు స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం 6 వ డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పాల్గొని పిల్లలకు బుక్స్ స్టేషనరీ అందజేశారు. వారికి స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, స్కూల్ టీచర్స్ విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సాంసన్, పాస్టర్ లాజరస్, సొసైటీ సభ్యులు గంగారపు సత్యపాల్ , గ్రేస్ ఆర్థిల్ల మేరీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు . కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## టి.ఎమ్.జే.ఎఫ్ నూతన మండల ప్రధాన కార్యదర్శిగా సురారపు నరేష్



**గుండాల (నమస్తే హైదరాబాద్)** గుండాల మండల ప్రెస్ క్లబ్ లో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సిరిపురం దశరథ ఆంధ్రప్రభ విలేకరి,ప్రధాన కార్యదర్శిగా సురారపు నరేష్ జనత టీవీ. ఉపాధ్యక్షులు.బందెల సోమనర్సయ చార్మినార్ ఎక్స్ప్రెస్. పల్లెర్ల సాయి విజన్ ఆంధ్ర, కోశాధికారి గోపాల్ దాస్ కళ్యాణ్, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యదర్శులు సుక్క అశోక్, కడియం నాగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కోశాధికారి సుక్క నరసింహ తోపాటు నూతన మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులతో కలసి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు, అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది

## బిఆర్ఎస్వి రాష్ట్ర సదస్సులో పాల్గొన్న బిఆర్ఎస్వి నాయకులు.

### బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలోమండలాల నుండి తరలిన బిఆర్ఎస్వి పార్టీ నాయకులు.






**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అధ్వర్యంలో ఆరు మండలాలు, పాలకుర్తి, తొర్రూరు, దేవరుప్పుల, రాయపర్తి, కొడకండ్ల, పెద్ద వంగర మండలాల బిఆర్ఎస్వి నాయకులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సందర్భంగా మాట్లాడుతూ. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు కాళేశ్వరం, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి కాళేశ్వరం, బనకచర్ల వల్ల లాభనష్టాలను విద్యార్థి విభాగం నేతలకు వివరించిన కేటీఆర్, తన్నీరు హరీష్ రావు. ఈ సదస్సు పాల్గొన్నటానికి వచ్చిన నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకులకు జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్, పల్లా సుందర్ రాంరెడ్డి లు కలిసి భోజనం చేసి, టి తాగి వారితో మాటమంతి చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన నాయకులు కొతి ప్రవీణ్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేల్పుకొండ వెంకటేష్, బిఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ వడ్లకోండ వినయ్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శులు సుధీర్, రాజ్ కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతిష్, గుండె రమేష్,దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పందెనబోయిన మధు, పోశాల పవన్, రాహుల్ నాయక్, సింహాద్రి, సిరాజ్, అనుదీప్, మహేష్, రాంబాబు, యాకూబ్ పాషా, శ్రీకాంత్, అరుణ్, జగన్, పరుషరాం, తండా ఉపేందర్, ప్రవీణ్, శివ కుమార్, సాయి, సన్ని, గణేష్,నరేష్,ప్రదీప్, శేఖర్, సతీష్, వేణు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వి పార్టీ నాయకులకు శిక్షణ తరగతులు




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** హైదరాబాద్ మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.మాజీ మంత్రివర్యులు సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సభాధ్యక్షులు జరిగిన బి ఆర్ఎస్వి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం సదస్సు కు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. పాలకుర్తి నియోజకవర్గ బీఅర్ఎస్వీ నాయకులు హాజరుకావడం జరిగింది

ఈ కార్యక్రమంలో. బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పందేనబోయిన మధు ముదిరాజ్.గుండె రమేష్. బానోతు నవీన్ నాయక్.మహమ్మద్ యాకూబ్ పాషా.నీలారపు శ్రీకాంత్. గంగారపు ఆరుణ్.నలుగురి పరుశురాములు.బానోత్ జగన్.తదితరులు పాల్గొన్నారు

## ఆనందకరమైన ఆరోగ్యమే మహాభాగ్యం

### ప్రకృతి వైద్యంతో పలు రకాల ఉపయోగాలు
### - ఘనంగా ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు






**హైదరాబాద్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్):** మనిషి ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఆరోగ్యం గా ఉండటవే మహాభాగ్యమని పలువురు వత్తలు అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం.. గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు శనివారం ఘనంగా జరిగింది. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రముఖ మోటివేటర్ మంద దామోదర్ మాట్లాడుతూ మనిషి సక్సెస్ కు అంతం లేదని, హ్యాపీనెస్ తో కూడిన సక్సెస్ సాధించేవరకు కృషి చేస్తూనే ఉండాలని అన్నారు. ధ్యానం, మెడిటేషన్ ,యోగ లను నిత్య జీవితంలో అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. మనిషి తుది శ్వాస విడిచే వరకు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రకృతి నియమాలను పాటించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త బొజ్జా బిక్షమయ్య సూచించారు. ప్రముఖ ప్రకృతి వైద్యులు టి వెంకన్న, పిసి వి స్వామి, ఎల్ వెంకన్నలు మాట్లాడుతూ ప్రకృతి వైద్యంతో పలు రకాల రుగ్మతలను రూపుమాపణమే కాకుండా దీర్ఘకాల వ్యాధులకు చికిత్సలను అందించవచ్చు అని అన్నారు. ప్రముఖ ఆక్యుపెం చర్ డాక్టర్ సుభాష్ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన వైద్య చరిత్రలో ఆక్యుపంచరకు ఒక ప్రముఖ స్థానం ఉందని, దాని ద్వారా పలు రకాల వ్యాధులకు చికిత్సలు అందించవచ్చని అన్నారు. గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సీఎం డి సయ్యద్ ఇమామ్, డైరెక్టర్లు నరసయ్య, వీరారెడ్డి లు మాట్లాడుతూ ప్రకృతి ఆరోగ్య నియమాల ద్వారా ఓవర్ వెయిట్ ను తగ్గించుకున్నామని తెలిపారు. 40 రోజులపాటు ఫిట్ ఇన్ 40 కార్యక్రమాన్ని నిర్వహించి కఠోర దీక్షతో ప్రకృతి సహజ సిద్ధంగా వైద్య విధానాలను అవలంబిస్తూ ఆరోగ్య సమస్యలను పరిష్కరించామని వారు తెలిపారు. ఫిట్ ఇన్ 40 కార్యక్రమంలో పాల్గొన్న కె వెంకటేశ్వర్లు కాకునూరు సుధాకర్ జైపాల్ రెడ్డి సలీం సరిత కోటేశ్వరరావు తదితరులను ఈ సందర్భంగా సత్కరించి సన్మానించారు.

## భద్రకాళి ధర్మకర్తకు సన్మానం



**కాజిపేట్ జూలై 26 నమస్తే హైదరాబాద్** భద్రకాళి ఆలయ ధర్మకర్త పాలడుగుల ఆంజనేయులుకు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. శనివారం సోమిడి పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కాజీపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు కలిసి తమ స్నేహితుడైన పాలడుగుల ఆంజనేయులుకు భద్రకాళి దేవాలయ ధర్మకర్తగా నియమితుడైనందుకు మిత్రులందరి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మిత్రులందరికీ పాఠశాల గత మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూలై 26 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దుతానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు నాచారం అన్నపూర్ణ కాలనీలోని అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ ముందు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాలతో సత్కరించడం జరిగింది.

రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీలో దాదాపుగా అన్ని రోడ్లు కొత్తవి వేయించడం జరిగిందని ఈ రోడ్డుతో రాఘవేంద్ర నగర్ చుట్టుపక్కల దాదాపుగా అన్ని రోడ్లు పూర్తయ్యాయని కార్పొరేటర్ తెలియజేశారు. డివిజన్లో మిగిలిన అభివృద్ధి పనులు అన్నీ కూడా ఒక్కొక్కటిగా మంజూరు చేయించి పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. ఈ. బాలకృష్ణ, ఏఈ. వినీత్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

### ౦ మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ హెచ్ ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేసిన ఉప్పల్ యూత్ కాంగ్రెస్ నేతలు





**ఉప్పల్, జూలై 26 ( నమస్తే హైదరాబాద్ ):**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి, ఉప్పల్ ఇంచార్జి ఎస్ హెచ్ ఓ రామలింగారెడ్డి లకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో శనివారం ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, పార్టీలో పెద్దల మెప్పు పొందడానికి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు నవ కాంత్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, జావీద్, బాబీ, సాయి, సుమిత్, రఘు, సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్లు తీసుకునే వారికి గుడ్ న్యూస్..
## ఇకపై ఆ అవసరం లేకుండానే డబ్బులు..

తెలంగాణలో పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్నవారు చాలా మంది ఉన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఆసరాగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 44లక్షల మంది పెన్షన్లను అందుకుంటున్నారు. అయితే చాలా మంది పింఛన్ తీసుకునే సమయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఫింగర్ ప్రింట్స్ రాక చాలా మంది వృద్ధులు పెన్షన్స్ తీసుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని పలుచోట్ల అవకతవకలు చోటుచేసుకున్న ఘటనలు లేకపోలేదు. ఈ సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని తీసుకొచ్చింది. చాలా మంది వృద్ధుల వేళ్ల రేఖలు పోవడం వల్ల ఫింగర్ ప్రింట్స్ సరిగ్గా రావడం లేదు. అందుకే ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయనుంది.తొలి దశలో 23లక్షల మందికి..

తొలిదశలో పోస్టాఫిసుల్లో పెన్షన్లు తీసుకునే 23లక్షల మందికి దీన్ని అమలు చేయనున్నారు. బ్యాంకుల్లో పెన్షన్లు తీసుకుంటున్న 21 లక్షల మంది మాత్రమే పాత విధానంలోనే పింఛన్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేషియల్ రికగ్నిషన్ విధానానికి సంబంధించి ప్రభుత్వం ఒక యాప్ను తెచ్చింది. పోస్ట్ మాస్టర్లు, పంచాయతీ సెక్రటరీలు, బిల్ కలెక్టర్లకు దీనిపై ట్రైనింగ్ కూడా ఇచ్చింది. అంతేకాకుండా పోస్ట్ మాస్టర్లకు కొత్త ఫోన్లను అందించనుంది.

ప్రాసెస్ ఇలా ఉంటుంది..

పోస్టాఫీస్లో పెన్షన్ తీసుకోవడానికి వెళ్లిన వారి ఫొటో తీసి.. ఆధార్తో చెక్ చేసి.. యాప్లో అప్లోడ్ చేస్తారు. ఆ తర్వాత వారికి పెన్షన్ అందించారు. ఎవరికైన ఫొటో తీయలేని పరిస్థితి ఉంటే బయోమెట్రిక్ ద్వారా పెన్షన్ ఇస్తారు. ఫొటో, బయోమెట్రిక్ రాని వారికి పంచాయతీ కార్యదర్శుల ఫింగర్ ప్రింట్తో డబ్బులు అందజేస్తారు.

# థ్యాంక్యూ రేవంతన్న..ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు




## –అభివృద్ధి పనులకు రూ.7.39 కోట్లు మంజూరు కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, జూలై 26 ( నమస్తే హైదరాబాద్ ):** ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులను మంజూరు చేస్తున్నారు. నాడు మల్కాజిగి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిగా.. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి రూ.7.39 కోట్ల నిధులను మరోసారి కేటాయించారు.ఉప్పల్ డివిజన్‌లోని న్యూ విజయపురికాలనీ, సరస్వతికాలనీ, సెవెన్‌హిల్స్‌కాలనీ, గణేష్‌నగర్, శాంతినగర్, పద్మావతికాలనీలలో సీసీ రోడ్ల పనులకు రూ.1.82 కోట్లు,ఉప్పల్‌హిల్స్‌లో ఆర్‌సీసీ పైపులైను నిర్మాణానికి రూ.65 లక్షలు,శ్రీరమణపురంలో ఆర్‌సీసీ పైపులైను నిర్మాణానికి రూ. 98 లక్షలు,సౌత్ స్వరూప్‌నగర్‌లో ఆర్‌సీసీ పైపులైను నిర్మాణానికి రూ. 96 లక్షలు,
మాలబస్తీలో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.32 లక్షలు,సత్యనగర్‌లో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.20 లక్షలు,
విజయపురికాలనీలో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.20 లక్షలు,శాంతినగర్‌లో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.15 లక్షలు,
గణేష్‌నగర్‌లోని ఎస్సీ, ఎస్టీ శ్మశాన వాటికలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.90 లక్షలు,
హనుమాన్‌నగర్‌లోని హిందూ శ్మశాన వాటికలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.90 లక్షలు,
వెంకటేశ్వరకాలనీలోని ముదిరాజ్ శ్మశాన వాటికలో వివిధ రకాల పనులకు రూ.31 లక్షలు కేటాయించినట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డిలు తెలిపారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామని వారు వెల్లడించారు.

# ఉస్మానియా యూనివర్సిటీ- రామంతపూర్ పెద్ద చెరువు వరకు నిర్మించే ఎస్ ఎన్ డి పి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





**ఉప్పల్, జూలై 26 ( నమస్తే హైదరాబాద్):** ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రామంతాపూర్ పెద్ద చెరువు వరకు నిర్మించే ఎస్ఎన్ డిపి పనులపై అధికారులతో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చైతన హరీష్ శనివారం వార్డు కార్యాలయంలో ఇరిగేషన్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరదముంపు నివారించేందుకు ఎస్ఎన్ డి పి కాలువ నిర్మించాలని సూచించారు. కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని అవసరమైన సూచనలు ఇచ్చారు. వరదం పలిలిలి గురికాకుండా కాలనీలు ఎలా సురక్షితంగా ఉంటాయో వాటిని పరిగణలోకి తీసుకొని పనులు పగడ్బందీగా చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి ,ఎస్ ఎన్ డి పి అధికారులు ఈ.ఈ. ఉమాదేవి ,డి. ఈ. అనురాధ, ఏ.ఈ. తిరుమలేష్,ఇంజనీరింగ్ ఏ.ఈ. సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బల్క్‌డ్రగ్స్ పార్క్‌కు భూములు ఇవ్వం... జానకియ్యపేట రైతులు













**నమస్తే హైదరాబాద్ :** నక్కపల్లి మండలం సిహెచ్ ఎల్ పురం, రెవెన్యూ జానకియ్య పేట గ్రామంలో 191 ఎకరాల 77 సెంట్లు భూమి బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు భూ సేకరణకు ప్రభుత్వం మే 27వ తేదీన 6ఏ నోటీస్ పత్రికలు ద్వారా ప్రచురించడం జరిగింది. దీని నిరసిస్తూ ఇప్పటికే అనేక రూపాల్లో ఆందోళన చేపట్టిన జానకియ్య పేట రైతులు ఈరోజు రాతపూర్వకంగా భూములు ఇవ్వము అని నక్కపల్లి తహాసిల్దార్ నరసింహామూర్తికి అభ్యంతరాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున న ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి మాట్లాడుతూ జానకియ్యపేటలో అందరూ చిన్న, సన్నకారు రైతులని ఈ భూమిని నమ్ముకుని కుటుంబాలు పోషించుకుంటున్నారని కొంతమంది గొర్రెలు మేకలు ఈ భూముల్లో మేపుకొని జీవనోపాధి పొందుతున్నారని, ఇటువంటి గ్రామంలో 191 ఎకరాల 77 సెంట్లు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటుకు భూసేకరణ చేపడితే వీరంతా జీవనోపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోతారని వెంటనే ప్రభుత్వం ఈ భలవంతపు భూసేకరణ ఆపాలని ఇచ్చినటువంటి నోటీసును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు తమ భూములు ఇవ్వబోమని అభ్యంతరాలు తెలుపుతున్నప్పటికీ అవేమీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా ఆగస్టు ఆరవ తేదీన బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు పై చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణ సామాజిక పర్యావరణ నివేదికలో ఈ గ్రామం యొక్క 191 ఎకరాలని చేర్చి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం కొరకు పూనుకోవడం చట్ట ఉల్లంఘణ అవుతుందని ఇది రైతులను నిలువునా మోసం చేసి చట్టాలను ఉల్లంఘించినట్టని తెలిపారు రెవెన్యూ అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాడుతామని తెలిపారు. రాష్ట్ర హెూం మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గం లో రాష్ట్రంలో ఏ నియోజకవర్గం లో లేని విధంగా అభివృద్ధి, పరిశ్రమలు పేరు తో పేద రైతులు వద్ద నుండి భూ దోపిడీ చేసి వేల ఎకరాలు పారిశ్రామిక వేత్తలకు కట్టబెడుతున్నారని తెలిపారు ఇది ఎలా అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో వై.తాతబాబు,ఎం.బాబ్జీ, ఎం.క్రృష్ణ, ఎం.రమణ, డి.సత్తిబాబు,ెక.అప్పలరాజు, డి.రామక్రృష్ణ, సిహెచ్.వెంకటేష్, పి.సత్తిబాబు,కె. నానాజీ, సి.హెచ్.లచ్చారావు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

జూలపల్లి, జూలై 26 ఇందిరమ్మ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మండల కేంద్రంతోపాటు కోనరావుపేటలో శనివారం కలెక్టర్ పర్యటించారు. కోనరావుపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలను పరిశీలించారు. పనులను వేగవంతం చేసేందుకు చర్యలు చేప ట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అం దిస్తున్న విద్య, మధ్యాహ్నం భోజనం తదితర అంశాలపై ప్రధానోపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవ లను, ఆసుపత్రిలోని వసతులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యుడు సంపత్‌రెడ్డిని ఆదేశించారు.

# పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించిన కోరుబోతు పద్మావతి



**ఘాట్ కేసర్ జూలై 26 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు సతీమణి కోరబోతు పద్మావతి కుటుంబ సమేతంగా పెద్దమ్మతల్లికి బోనం సమర్పించడం జరిగింది. నాగరాజు మాట్లాడుతూ ఆ పెద్దమ్మ తల్లి దయవల్ల అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించానని తెలిపారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పలు కార్యక్రమాలకు హాజరయ్యారు.కావలి పట్టణం పాతూరుకు చెందిన వేలమూరి గోవిందమ్మ ఉత్తక్రియల కార్యక్రమం శనివారం నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పట్టణం కో-ఆపరేటివ్ కాలనీ కి చెందిన ఆర్. రాధామణి ఉత్తక్రియల కార్యక్రమం నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

రాయ్ పూర్: మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య శనివారం నాడు భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఎదురెదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ సమాచారంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకోవడంతో కాల్పులు చోటుచేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.కాగా, మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతోందని, ఘటనా స్థలి నుంచి పెద్దఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని బస్తర్ రేంజ్ ఐజీపీ సుందర్‌రాజ్ తెలిపారు. వీటిలో %×చీూూూ, ూూ=% రైఫిళ్లు కూడా ఉన్నట్టు చెప్పారు. ఎన్‌కౌంటర్ స్థలంలో నలుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయని, చెదురుమదురు కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని చెప్పారు.

# ఐ.ఐ.టి హైదరాబాద్ లో సీటు సాధించిన కోదాడ విద్యార్థిని




**నమస్తే హైదరాబాద్ :** ప్రతిష్ఠాత్మకమైన ఐ.ఐ.టి లలో మాస్టర్స్ ఆఫ్ డిజైనింగ్ ( ఎం. డిజైన్ – రూప కల్పన విభాగం) లో అడ్మిషన్లకు 19 జనవరి 2025 న సీడ్ (సి ఇ ఇ డి) ఎంట్రన్స్ పరీక్ష దేశవ్యాప్తంగా నిర్వహించటం జరిగింది. కోదాడ ( కొమరబండ) తేజ విద్యాలయ పూర్వ విద్యార్థిని ఉస్తేల శ్రీ మహా సి ఇ ఇ డి పరీక్ష రాసి ఐ.ఐ.టి హైదరాబాద్ లో "మాస్టర్స్ ఆఫ్ డిజైన్ " ( ఎం. డిజైన్ ) లో సీటు సాధించడం జరిగింది. తన బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ అహ్మదాబాద్ లోని ప్రతిష్ఠాత్మకమైన కర్ణావతి విశ్వవిద్యాలయంలోని యునైటెడ్ వరల్డ్ కాలేజ్ ఆఫ్ డిజైన్ కళాశాలలో పూర్తి చేయడం జరిగింది. స్వశక్తితో చదివి కేవలం (15) సీట్లు మాత్రమే గల రెండు సంవత్సరాల ఇండస్ట్రియల్ ప్రొడక్ట్ డిజైన్ (మాస్టర్స్ డిజైన్ ) కోర్సులో సీటు సాధించిన శ్రీమహా ను తల్లిదండ్రులు రమాదేవి, సోమిరెడ్డి (తేజ విద్యాలయ చైర్పర్సన్)అభినందించారు. భవిష్యత్తులో పారిశ్రామిక ఉత్పత్తులకు మంచి మంచి రూపకల్పన చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీమహా చెప్పడం జరిగింది.

# వర్షం చినుకులు మధ్య సరదాగా బజ్జీలు కాల్చి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను సందర్శించారు. మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ క్యాంటీన్‌ను పరిశీలించిన వారు మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. క్యాంటీన్ లోని కార్యకలాపాలను, మహిళల కృషిని ప్రశంసిస్తూ, వారి ఆత్మవిశ్వాసానికి అభినందనలు తెలిపారు..శనివారం మధ్యాహ్నం కార్యక్రమాలను ముగించుకొని, అటుగా వెళ్తున్న సమయంలో వర్షం చినుకులు కురుస్తున్న సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంతో హర్షంగా సమయాన్ని గడిపారు. అందరితో కలిసి వేడి వేడి బజ్జీలు తింటూ, స్టవ్ ముందు నిలబడి స్వయంగా బజ్జీలు వేయడం వారి ప్రాముఖ్యతను మరింత ఉజ్వలంగా చూపించింది..వారితో కలిసి ఉన్న కార్యకర్తలు, నాయకులు, మహిళలు %-% అందరూ ఈ అపూర్వ దృశ్యాన్ని ఆస్వాదించారు. ఈ దృశ్యం ద్వారా ఝాన్సి రాజేందర్ రెడ్డి సాధారణ ప్రజలతో మమేకమయ్యే తత్వం, సాదాసీదా జీవన శైలి, మానవీయతతో కూడిన నాయకత్వం స్పష్టంగా ప్రతిఫలించింది..ఈ సంఘటన అక్కడ ఉన్న ప్రజల మనసుల్లో ఓ మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది. బజ్జీ వాసనలతో కలసిన వాన చినుకుల మధ్య గడిపిన ఆ క్షణాలు %-% నాయకత్వాన్ని ప్రజల జీవితాలతో ఎలా ముడిపెట్టాలో అనునయంగా చాటి చెప్పాయి.

# ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల %ఽ% పౌర సంబంధాల శాఖ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మీద నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..

ఈ సమావేశంలో వరంగల్ మామునూరు విమానాశ్రయం, టెక్స్టైల్ పార్క్ భూగర్భ డ్రైనేజీ, భద్రకాళి గుడి అభివృద్ధి, నగర అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-....

మడికొండ టెక్స్టైల్ పార్క్ సభ్యులకు బ్యాంకు రుణాలు మంజూరు, సబ్సిడీ అలాగే కరెంట్ బిల్లుల సబ్సిడీ మరియు పైడిపల్లి శివారులో వికలాంగులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు త్వరితగతిన పనులు పూర్తి చేయించి వారికి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలన్నారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు అడిగినా కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు...

ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు కలెక్టర్లు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు...

# మరణించిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్** తొర్రురు పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో పాండవుల సోమయ్య ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి తదనంతరం .మడిపెద్ది శాంత ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఝాన్సి రెడ్డి వెంట. బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, బ్లాక్ మహిళ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, ఉన్నారు.



# చిన్నంబాయి మండలంలోని సబ్ సెంటర్లను అంగన్వాడి సెంటర్స్ తనిఖీ చేసిన డాక్టర్ వంశీకృష్ణ



**నమస్తే హైదరాబాద్ :**చిన్నంబాయి మండల కేంద్రంలోని పెద్దదగడ సబ్ సెంటర్ నిర్మాణం లో ఉన్న ఏఎన్ఎం సెంటర్ ను డాక్టర్ వంశీకృష్ణ శనివారం రోజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్స్ వంశీకృష్ణ మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుక త్వరీత గతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని వివరించారు, అదేవిధముగా "అమ్మపల్లి ,పెద్దమరూరు ,చిన్నంబావి,లక్ష్మీపల్లి గ్రామాలో యుఐపి(చిన్న పిల్లల వ్యాధి నిరోధక టీకాల)" కార్యక్రమాలను పర్యవేక్షణ చేస్తూ, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.ఇట్టి కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు, తీసుకోవాలని డ్రైడ్ డే నిర్వహణ తీసుకోవాలని సూచించారు. ముఖ్యముగా ఎడతెరపిగా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఈ సమయంలో "కృష్ణ నది "పరివాహక ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

## ఈతోడు పంచాయతీ బిల్లూరు వాండ్ల పల్లి నందు నిర్వహించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు



**నమస్తే హైదరాబాద్ :** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం ఈ తోడు పంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరియు సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు చేరాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు స్పందిస్తూ ఏడాది పాలనలో ఒక్కటంటే ఒక్కటి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ రోజు జరిగిన బాబు శ్యూరిటీ, మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంలో పాల్గొన్న పేద, మధ్యతరగతి , వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు చంద్రబాబు హయాం లో ఎపుడూ జరిగినా మోసాన్ని, అబద్ధపు హామీలను, మోసపూరిత పాలన ను ఆయన ఎపుడూ ముఖ్యమంత్రి గా పాలన చేసినా వరుణ దేవుడు ఆగ్రహానికి రాష్ట్రం మొత్తం గురి అవుతుందని తమ భాదను వైఎస్ఆర్సీపీ నేతలతో కలిసి పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో తనకల్లు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి స్థానికులు ఈతోడు పంచాయతీ సర్పంచ్ నాగేంద్ర, రవీంద్రారెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, చంద్రమోహన్, షామీర్ భాష, సుభహాన్, లోకేశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,సాంబశివరెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, అంజి, రెడ్డప్ప రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నర్సిరెడ్డి, నరసింహారెడ్డి, రామప్ప, శ్రీనివాస్ నాయక్, వెంకటరమణ, సానే రమణ అలాగే తనకల్లు మండల వైఎస్ఆర్సిపి నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, బాల్ రెడ్డి,హరినాథ్ రెడ్డి, నిజాం, ప్రకాష్, నరేంద్ర, మోహన్, సూర్య నారాయణ, రెడ్డి పీరా, తాహిర్, అబ్దుల్ రసూల్, బాబ్జాన్, శంకర్, బాలకృష్ణ, నరసింహులు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తనకల్లు మండల వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోజంతా వర్షం..

కరీంనగర్ అర్బన్, జూలై 26 జిల్లా వ్యాప్తంగా ఎదతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తూనే ఉంది. పట్టణ, గ్రామీణప్రాంతాల్లోని మట్టి రోడ్లు బురదమయంగా మారాయి. ప్రజలు అవసరముంటేనే బయటకు వచ్చారు. రోడ్లపై రద్దీ తగ్గింది. పంటపొల్లాలో వర్షపునీరు చేరడంతో వ్యవసాయపనులు సాగలేదు. మోయతుమ్మెదవాగు, మానేరువాగులతోపాటో చిన్న చిన్న ఒర్రెలు నీటితో ప్రవహిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరుతున్నది. వాతావరణం చల్లబడింది. వర్షాలు కురుస్తుండటంతో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. వరదల్లో నష్టంజరుగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారిని నియమించింది. అత్యవసర పరిస్థితులకోసం జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే శిక్షణ పొందిన ఆపదమిత్రలను గ్రామీణప్రాంతాల్లో అప్రమత్తం చేసింది. జిల్లాలో శనివారం రోజు 18.4 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చొప్పదండి మండలంలో 26.1, అత్యల్పంగా సైదాపూర్‌లో 13.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రామడుగులో 24.6, గంగాధరలో 21.3, హుజురాబాద్‌లో 21.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.



# ప్రతి రైతు పీఎండీఎస్ లను సాగు చేసుకోవాలి..

## జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం




**నమస్తే హైదరాబాద్ :** సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ కార్యాలయంలోప్రకృతి వ్యవసాయం 3 వ రోజు శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం ఎస్ పి ఎం యుమీరాబీ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఎడిశేషారెడ్డి
ఏవోలురవికుమార్ , గీత, జ్యోతి ,విజయ కుమార్ ఆయా మండలాల వి ఏ ఏ/ విహెచ్ ఏ లు ప్రకృతి వ్యవసాయం సైన్స్ బి హింద్ ఏపీ సీఎన్ఎఫ్ సార్వత్రిక సూత్రాలు ,4 చక్రాలు ,జీవామృతం, ఘనజీవామృతం,బీజామృతం ,గురించి తెలుసుకున్నారు. ప్రతి ఆర్.ఎస్.కె పరిధిలో ప్రతి ఒక్క రైతు పిఎండిఎస్ (నవధాన్యాలు) మోడల్స్ సాగు చేసుకోవాలని శిక్షణ పై అవగాహన కల్పించారు. ఏ గ్రేడ్ మోడల్స్ ను సాగు చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వివి ఏ లు, ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల గ్రీవెన్స్ డే లో అధికారులపై ఫిర్యాదు చేస్తున్న మస్తాన్ రావు..

**నమస్తే హైదరాబాద్ : నరసరావుపేట.** ఎస్సీ ఎస్టీ ల గ్రీవెన్స్ డే లో అధికారులపై ఫిర్యాదు చేస్తున్న కొండవీటి మస్తాన్ రావు శనివారం నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు క్రోసూరు మండలం ఈ వో పీ ఆర్ డి శ్రీనివాసరావు ఆవుల వారి పాలెం సెక్రెటరీ రవికుమార్ పై ఫిర్యాదు చేస్తూ. నేను సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామానికి కొన్ని అభివృద్ధి పనులు చేసినాను వాటి తాలూకు బిల్లులు అప్పటి సెక్రటరీలు షేక్ గౌస్ మరియు మహమ్మద్ రసూల్ నాకు రావలసిన బిల్లులను సెక్రటరీ లు ఇద్దరు వాళ్ల బంధువులు అకౌంట్లోకి వేసుకొని నాకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. నేను గత రెండు సంవత్సరముల నుండి గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి వద్దకు మరియు పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి వారికి కంప్లైంట్ చేస్తూ వస్తున్నాను. అయినాను నా సమస్య పరిష్కరించలేదు నాకు రావలసిన డబ్బులు ఇప్పించలేదు. నేను తేది 02/06/20 25 న నర్సాపేట లోని కలెక్టర్ కార్యాలయము నందు ప్రజా సమస్య ల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినాను. నా ఫిర్యాదును రిజిస్టర్ చేసి %ూాచీణ% 20250602955 గ ఇచ్చి తేదీ 02/07/2025 లోపు పరిష్కారం చేస్తాం అన్నారు. నాకు తెలియకుండా నా సంతకం లేకుండా శ్రీనివాసరావు. పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ఇద్దరూ కలిసి నేను జిల్లా కలెక్టర్ గారికి ఇచ్చిన ఫిర్యాదును క్లోజ్ చేసినారు.



జిల్లా కలెక్టర్ ఆఫీస్ వారు కూడా నా సమస్య పరిష్కారం అయిందని వారు కూడా క్లోజ్ చేసినారు. విషయం తెలుసుకున్న నేను ఈరోజు మరల ఎస్సీ ఎస్టీల గ్రీవెన్స్ డే లో నాకు తెలియకుండా నా సమస్యను క్లోజ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే గారికి ఫిర్యాదు చేసినాను.

# ప్రకృతి శక్తితో 72 గంటల్లో ఆరోగ్య ఫలితాలు..



ఆగస్టు 1 నుంచి 4 వరకు జరిగే నాలుగు రోజుల ఈ శిక్షణలో ప్రకృతి శక్తుల ఆధారంగా ఆరోగ్యాన్ని సాధించే పద్ధతులు నేర్పనున్నారు. మందులు లేకుండానే శరీరంలోని సహజ శక్తులను చైతన్యం చేసి ఆరోగ్యాన్ని తిరిగి పొందే తత్వవిజ్ఞానాన్ని డా. బసవరాజ్ 15 ఏళ్లకు పైగా పరిశోధించి అభివృద్ధి చేశారు. ఇప్పటివరకు లక్ష మందికి పైగా రోగులకు చికిత్స చేసి మంచి ఫలితాలు సాధించడమే కాకుండా, దేశం అంతటా 5000 మందికి పైగా విద్యార్థులకు శిక్షణనిచ్చారు.
ఈ శిక్షణలో శరీర శక్తుల చైతన్యత, రంగుల సహాయంతో చికిత్స, శ్వాస నియమాలు, ఆహార నియమాలు వంటి అంశాలపై వివరంగా నేర్పించనున్నారు. మందులపై ఆధారపడకుండా ఆరోగ్యంగా జీవించే మార్గాన్ని ఈ శిక్షణ చూపిస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇతర హీలింగ్ థెరపీలకు అనుబంధంగా కూడా ఈ పద్ధతిని ఉపయోగించుకోవచ్చు.
వంశీ హొలిస్టిక్ సెంటర్ అధినేత వంశీకృష్ణ మాట్లాడుతూ బసవ అక్క్య అకాడమీ (బెంగళూరు ), వంశి హొలిస్టిక్ (హైదరాబాద్ ), గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో ఆరోగ్యంపై శాస్త్రీయ అవగాహనకు ఆసక్తి ఉన్న సాధారణ వ్యక్తులు,థెరపిస్టులు, హీలర్లుహొలిస్టిక్ హీలింగ్ ఫీల్డ్స్‌లో ఉన్నవారు,ఆరోగ్య మార్గదర్శిగా మారాలనుకునే యువత,ఇంటి ఆరోగ్య సేవకులుగా ఉండాలనుకునే గృహిణులుఈ శిక్షణను నేచుకోవచ్చు అన్నారు.ఈ కోర్సు కు స్పాట్ రిజిస్ట్రేషన్ లేదు.. ముందుగానే నమోదు చేయాలి. సీట్లు పరిమితంగా ఉన్నాయి అని తెలిపారు.దరఖాస్తు కోసం.. 95427 02549 / 78010 27649 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఉపాధి హామీ శ్రామికుల అకౌంట్లలోకి నగదు



**నమస్తే హైదరాబాద్ :** ఉపాధి హామీ శ్రామికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రూ.605 కోట్ల వేతన బకాయిలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తం మరో రెండు, మూడు రోజుల్లో జమకానుంది.గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్నవారికి కేంద్రం రూ.2,500 కోట్లకు పైగా వేతనాలు చెల్లించాల్సి ఉంది. గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు 2025 మే 28 తర్వాత కేంద్రం ఇప్పటి వరకూ వేతనాలు విడుదల చేయలేదు. ఈ క్రమంలోనే బకాయిలు చెల్లించాలంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు ఏపీ ప్రభుత్వం ఇటీవల లేఖ రాసింది. దీంతో రూ.605 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా మొత్తాన్ని దశలవారీగా విడుదల చేయనున్నారు.మరోవైపు ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఉపాధి హామీ పథకంలోని కూలీలకు ఇకపై డబ్బులు రావాలంటే.. రోజూ రెండుసార్లు ఫోటో తీసి ఆన్‌లైన్‌లో పెట్టాల్సి ఉంటుంది. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో ఉంచాల్సి ఉంటుంది. ఈ ఫోటోలను నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఉదయం 9 గంటలకు మొదటి ఫోటో.. సాయంత్రం 4 గంటలకు రెండో ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలని కేంద్రం సూచించింది.మరోవైపు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీల ఫోటోలు తీస్తారు. ఆ ఫోటోలను పంచాయతీ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీనిపై ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే మండల స్థాయి అధికారులు ఎన్ని ఫొటోలను సరిగ్గా తీశారు, ఎన్ని ఫోటోలను సరిగా తీయలేదనేదీ సరిచూడాల్సి ఉంటుంది. ఇలా అన్ని గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20 శాతం వివరాలను మండలస్థాయి అధికారులు.. జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫొటోను జాగ్రత్తగా భద్రపరచాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది.
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల వాసుల కోసం ప్రవేశపెట్టారు. గ్రామీణ పేదల జీవనోపాధిని పెంచడంలో భాగంగా వారికి పని కల్పించేందుకు.. వ్యవసాయ పనులు లేనప్పుడు వారికి ఆదాయాన్ని అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో భాగంగా చెరువులు, కాలువలు, నీటి సంరక్షణ నిర్మాణాలు చేపడుతారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నియంత్రించేందుకు ఈ పథకం తెచ్చారు.

# 8 మంది గర్భని స్త్రీలకు 6 రకాల పౌష్టిక ఆహారాన్ని అందజేసిన-సత్యన్నసేన కొక్కంటిక్రాస్



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సత్యన్న సేన సభ్యుల అధ్వర్యంలో ఎనిమిది మంది గర్భిణీ స్త్రీల కు ఆరు రకాల పౌస్టిక ఆహారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా సత్యన్న సేన సభ్యులు మాట్లాడుతూకరోనా సమయంలో, తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ,దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌస్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ప్రతి నెలా మా ప్రాంతం మా నోటీస్ కు వచ్చిన) లో ఉన్న నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌస్టికాహారం అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటి ఈ నెలతో మూడు సంవత్సరాలు నుండి గర్భిణీ స్త్రీ లకు పౌష్టికహారం అందజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి గొప్పగా మూడు సంవత్సరాలు నుండి విజయంతగా ఈ కార్యక్రమం ముందరుండి నడిపిస్తున్న సత్యన్న సేన సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు తెలియ జేశారు. ఇంతటి బ్రహుత్తరకార్యక్రమం నిర్వహించి, మాకు,మరియు మాకు పుట్టబోయే బిడ్డలకు మంచి పౌష్టికహారం అందిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, మరియు సత్యన్నసేన టీం సభ్యులకు, గర్భవతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన సత్యకుమార్ యాదవ్ (రాష్ట్ర వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి)గారికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సత్యన్న సేన టీం సభ్యులు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ను బలోపేతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్

**నమస్తే హైదరాబాద్ :** నల్లగొండ న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు.
శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.
కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం



అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి, మెమీన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి ,పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి ,ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్ ,రత్నారెడ్డి, లుక్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నమస్తే హైదరాబాద్ :**ఆజాద్ నగర్ లో గల గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా "మొక్కలు నాటే కార్యక్రమం'' నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పచ్చదనానికి, ప్రకృతికి ప్రేమను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ముందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.సుసీలాబాయి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మనం నాటి ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి,అని తెలియజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామూహిక బాధ్యత, ప్రకృతి పరిరక్షణ పట్ల చైతన్యాన్ని కలిగించింది అని అన్నారు.

# ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ ని మంజూరు చేయాలి

**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్దవడుగూరు ఆర్డిటి సభ్యులు సేవ్ ఆర్డిటి సేవ్ అ నంతపురం జిల్లా అని ని నా దాలతో నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో వ్యక్తులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ పేదవారి కోసం ఇల్లు కట్టిం చింది స్కూల్ పిల్లల కోసం పాఠశాల నిర్మించింది ఆర్డిటి సంస్థ కులం గాని మతం కా ని చూడలేదు పేదరికం ఎక్క డుంటే అక్కడ సేవలు చేసిం ది పేదల కోసం భూముల స దరు చేయించిది మరియు హాస్పిటల్ లో ఒక రోజుకి మూడు వేల మందికి సేవ లందిస్తుంది తొమ్మిది వేల కో ట్లు ఖర్చుపెట్టి పేద విద్యార్థు ల కోసం విద్యకు ఖర్చు చే స్తుంది ఇలాగ అనేక సౌకర్యా లను కల్పించి న ఆర్డీసీని సంస్థను రక్షించు కుంటాం అనంత జిల్లాను కాపాడు కుంటాం అని నినాదాలతో ప్రజ ల సంక్షే మం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు



బసవ అక్యూఅకాడమీ (బెంగుళూరు) & వంశీ హోలిస్టిక్ వెల్‌నెస్ సెంటర్ (హైదరాబాద్)

BASAVA ACU ACADEMY ENGLISH

# పారంపర్య శక్తి వైద్య (TEM) కోర్సు - హైదరాబాద్

AYUSH AROGYA HEALTH CARE STORES

**తేదీలు: 1 ఆగస్టు - 4 ఆగస్టు (2025) (మొత్తం 4 రోజులు)**

**సమయం: ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 వరకు**

- ఆక్యుపంక్చర్ మెరిడియన్ సూత్రం
- సీడ్ థెరపీ ఒక్క పాయింట్
- పల్స్ & నాలుక ద్వారా నిర్ధారణ
- చెవి థెరపీ (ఆరిక్యులర్ థెరపీ)
- ఆధునిక కలర్ థెరపీ
- యిన్-యాంగ్ సూత్రం
- ఐదు మూలతత్త్వాల సిద్ధాంతం
- ఆహార & పోషకాహార చికిత్స
- లక్షణాల ఆధారంగా వ్యాధుల నిర్ధారణ

మీరు రూ.5,000 అడ్వాన్స్ తో రిజిస్టర్ చేయవచ్చు, మిగతా మొత్తం ప్రోగ్రామ్ లో జాయిన్ అయ్యే సమయానికి చెల్లించవచ్చు.

SCAN TO JOIN

ప్రత్యేక ధర
~~₹ 25,000~~
₹ 12,500

ఆఫ్లైన్ కోర్సు
శిక్షకుడు: డా. బసవరాజ్ కె
M.D. (Acu), Ph.D
(Pulse Diagnosis)
నాడీశ్వరా ఆవిష్కర్త



9542702549 / 7013781941 www.vamsiholistic.in



# ప్రకృతి శక్తితో 72 గంటల్లో ఆరోగ్య ఫలితాలు..

- డా. బసవరాజ్ అభివృద్ధి చేసిన %ఉజువీ% విధానానికి దేశవ్యాప్తంగా ఆదరణ

-హైదరాబాద్‌లో నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణకు నమోదు ప్రారంభం

- స్పాట్ రిజిస్ట్రేషన్ లేదు. ముందుగానే నమోదు చేయాలి. సీట్లు పరిమితంగా ఉన్నాయి. వంశీ కృష్ణ

హైదరాబాద్, జూలై 26 ( నమస్తే హైదరాబాద్): ఆధునిక మందుల దుష్ప్రభావాల నుంచి బయటపడాలని ఆశించే ఆరోగ్యాభిలాషులకు ఓ శుభవార్త. బెంగళూరుకు చెందిన ప్రముఖ హోలిస్టిక్ హీలర్ డా. బసవరాజ్ కె. రూపొందించిన ట్రెడిషనల్ ఎనర్జీ మెడిసిన్ (%ఉజువీ%) పద్ధతికి దేశవ్యాప్తంగా విస్తృత ఆదరణ లభిస్తోంది. ఇప్పుడు ఈ %ఉజువీ% శిక్షణను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

7లో

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..